




epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక








సంపుటి : 19 సంచిక : 78 | 02-06-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00





# వర్షాభావంపై రైతులకు అవగాహన

## నీటి వినియోగం తక్కువున్న పంటలపై వివరణ

## పంటల మార్పిడి, వైవిధ్యంపై రైతులకు తెలియచేయాలి

## దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునరుద్దరణ

## అత్యవసర పనుల కోసం వేయికోట్ల నిధులతో పనులు

## వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో సిఎం సమీక్ష

## స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఆరోగ్య, హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ,



అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా రైతులకు వర్షాభావ పరిస్థితులపై ముందస్తు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. అలాగే పంటల మార్పిడి, పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల పనులపై కూడా సీఎం ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రాజెక్టుల గేట్లు, ఇతర నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశువుల నష్టం వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే యూరియా మొత్తం తెలంగాణ రైతుల అవసరాల కోసం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

# తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్ విషం

## హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ ఏంటి ?

## తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా

## బిజెపి ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్

## మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ 'నవనిర్మాణ సభ' పెడతాననడాన్ని ఆయన ఆక్షేపించారు. భాజపాతో ఒప్పందం మేరకే పవన్ నటన ప్రారంభించారని ఆరోపించారు. తెలంగాణను భాజపాకు తాకట్టు పెట్టడమే ఆయన చెప్పే నవనిర్మాణమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని పవన్ గతంలో అన్నారని.. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు అన్నం మానేశానని పవన్ చెప్పారని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ముందుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గతంలో మాట్లాడారని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం తినలేదని బహిరంగంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణపై విషం కక్కుతూ, తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి ఇక్కడ సభ నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అదే రోజున హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణలో విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనే ప్రయత్నం జరుగుతోందని, ఇందులో బీజేపీతో పవన్ కళ్యాణ్‌కు లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శించారు. తెలంగాణ ప్రజలపై గతంలో చేసిన వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వ్యక్తి ఇక్కడికి వచ్చి సభలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. 'తెలంగాణ కళ్ల దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతాయని చెప్పిన పవన్ కళ్యాణ్, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి' అని వ్యాఖ్యానించారు. అలాగే నవనిర్మాణ సభను గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో కాకుండా హైదరాబాద్‌లోనే ఎందుకు నిర్వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ నాయకత్వాన్ని మెప్పించడానికే తెలంగాణలో సభలు పెడుతున్నారా అని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు పవన్ కళ్యాణ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని, అక్కడి సమస్యలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ వంటి కీలక అంశాలపై పోరాడకుండా తెలంగాణలో రాజకీయాలు చేయడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణపై వ్యతిరేక భావజాలంతో వ్యవహరించిన పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే ప్రజలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు.

# ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

## పేచీ కేవలం అక్కడి నాయకులతోనే

## ఇక్కడ వేలు పెడతా..గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం

## పవన్ కళ్యాణ్‌కు టిఆర్ఎస్ అధినేత్రి కవిత ఘాటు హెచ్చరిక

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఆంధ్రా ప్రజలతో తమకు ఏనాడు పేచీ లేదని, ఉన్నదల్లా అక్కడ ఇరాజకీయ నాయకులతోనే అని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వారు ఇక్కడ పెత్తనం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు... ఆంధ్రా రాజకీయ నాయకులతోనే మన పంచాయితీ అన్నారు. ఆంధ్రా రాజకీయ నాయకుల ఏజెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆంధ్రా వాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. దాని వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఇప్పుడు మళ్లీ ఏర్పడిందని కవిత అన్నారు. 'మేం అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం. ఇక్కడ ఉన్న విగ్రహాలు కూల్చుతాం. తెలంగాణలో సెటిలర్స్ అంతా మావాళ్లే. రావచ్చు.. పోవచ్చు.. రొయ్యలు అమ్ముకోవచ్చు.. షూటింగ్‌లు చేసుకొని పోవచ్చు. సెక్రటేరియట్‌లో ఏపీ నాయకులు గంటె తిప్పుతామంటే ఊరుకోం. మేము టీఆర్ఎస్ 2.0 అని గుర్తు పెట్టుకోండి. మా విధానాల్లో వేలు పెడతాం.. మా అస్తిత్వాన్ని దెబ్బకొడతామంటే ఊరుకునేది లేదు' అని కవిత హెచ్చరించారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటన రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ నవ నిర్మాణ సభ పేరుతో టీజీ జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఈ క్రమంలో టీఆర్ఎస్ చీఫ్ కవిత పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని కవిత అన్నారు. టీఆర్ఎస్ 2.0తో పెట్టుకుంటే మూతి పళ్లు రాలుతాయని..ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ తెచ్చుకున్నా మని..మళ్లీ మా జోలికొస్తే మూతి పళ్లు రాలుతాయని అన్నారు. ఆంధ్రాలో రాజధాని కట్టడం చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. తెలంగాణలో ఏపీ ఏజెంట్ సీఎంగా ఉండటంతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

## అమెరికా దళాల దాడులతో

## మొదటికొచ్చిన వ్యవహారం

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్ లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ జలాలపై ప్రయాణిస్తున్న తమ ఎంక్యూ1 డ్రోన్‌ను కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది. తమ దాడిలో ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, గ్రౌండ్ స్టేషన్, రెండు అటాక్ డ్రోన్లు ధ్వంసమైనట్లు పేర్కొంది. వీటి నుంచి తమ యుద్ధ నౌకలకు ముప్పు పొంచి ఉన్నట్లు తెలిపింది. సిరిక్ ద్వీపంలోని టెలికామ్ టవర్స్‌పై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఐఆర్‌జీసీ వెల్లడించింది. దీనికి ప్రతిగా అగ్రరాజ్యం దాడికి వాడిన ఎయిర్‌బేస్‌ను తాము లక్ష్యంగా చేసుకొన్నామని ప్రకటించింది. ఐఆర్‌జీసీ ఏరోస్పేస్గ్ ÷టైర్స్ ప్రతిదాడి చేశారని తెలిపింది. కానీ, ఏ బేస్‌పై దాడి చేశారో మాత్రం వెల్లడించలేదు. అయితే అంతకు కొన్ని గంటల ముందు కువైట్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ దాడులను గుర్తించి యాక్టివేట్ అయినట్లు వార్తలొచ్చాయి. హర్మూజ్‌ను నియంత్రించాలంటే ఇరాన్ ఖేష్మ్ మిసైల్ సిటీని కూడా ధ్వంసం చేయడం అమెరికాకు చాలా ముఖ్యం. ఇక్కడ అండర్‌గ్రౌండ్ సిటీలో యాంటీ షిప్ క్రూజ్ క్షిపణులు ఉన్నాయి. జలసంధిలోని నౌకలను లక్ష్యంగా చేసుకోవడం కోసం వీటిని వాడతారు. గడా 380, హెచ్‌వై-2 సిల్క్‌వార్మ్‌ను ఇరాన్ ఇక్కడ సిద్ధంగా ఉంచింది. ఇక బాలిస్టిక్ క్షిపణుల్లో 800 కిలోమీటర్ల రేంజ్ ఉన్న ఖియామ్-1, ఖైబర్ షెకన్, ఘద్ర, ఎమాద్ మిసైల్స్‌ను భద్రపర్చింది. వీటితోపాటు వేగంగా దాడి చేసే స్పీడ్‌బోట్స్, తీరప్రాంత క్షిపణి బ్యాటరీలు కూడా ఉన్నాయి.

# ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు

## నేడు ఢిల్లీలో ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

:రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. నేడు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై పెట్టిన పోస్టర్లకు.. పార్టీలో గ్రూప్ తగాదాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీజేపీలో అంతర్గత కలహాలు సృష్టించాలనే ఈటలపై ఎవరో పోస్టర్లు పెట్టారని మండిపడ్డారు. పోస్టర్లు పెట్టిన వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై డీజీపీ, కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# కుటుంబంలో చిచ్చు పెట్టిన ఫోన్ ట్యాపింగ్

## బిఆర్ఎస్ నిర్వాకంపై మండిపడ్డ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**హైదరాబాద్,**

గత బిఆర్ఎస్ హయాంలో తన ఫోన్ మాత్రమే కాకుండా తన తల్లి, భార్య ఫోన్ నంబర్లను కూడా ట్యాప్ చేసినట్లు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆరోపించారు. సీఎల్పీ హాల్‌లో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.'మీ భర్తతో మాట్లాడే విషయాలను వేరే వాళ్లు వింటే మీకు ఎలా ఉంటుంది?' అంటూ ఆయన ప్రశ్నించారు. తన తల్లి పెద్ద రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని పేర్కొన్న ఆయన.. కుటుంబ సభ్యుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడం బాధాకరమని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తమ కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపిందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. 'ఇంటికి వెళ్తే మా భార్య నన్ను తిడుతోంది. నీ వల్ల నా ఫోన్ కూడా ట్యాప్ చేశారని నా భార్య అడిగితే ఏం చెప్పలేకపోతున్నా' అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లోకి రావడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. 'బిజినెస్ చేసుకుంటూ ఉంటే బాగుండేది. రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానా అని ఇప్పుడు ఆలోచిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా చర్యలు చేపడతారనే నమ్మకం ఉందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణలో బిజెపికి అధికారం కల్ల

## మతం పేరుతో రాజకీయాలు తగవు

## సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మతపరమైన విభజన పైన.. మతం అనే సౌధంపైన భాజపా నిలబడి ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ముగ్దూం భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. భాజపా తెలంగాణాలో దండయాత్ర, జైత్రయాత్ర చేయబోతోందని ఆ పార్టీ నేతలు ఊదరగొడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో భాజపా కొన్ని సీట్లు గెలవొచ్చేమో కానీ అధికారంలోకి రావడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల అసంతృప్తిని చూస్తున్నాం. అందుకే, సీపీఐ శ్రేణులు పోరాటాలు చేయాలి. సమస్య ఎక్కడ ఉంటే.. అక్కడ మనం ఉండాల్సిందే. వచ్చే ఎన్నికల్లో పొత్తు ఉంటే కనీసం ఐదు స్థానాల్లో, లేకుంటే కనీసం 15 స్థానాల్లో పోటీ చేసేలా సన్నద్ధం కావాలి. ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు వేధింపులపై 4న, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్)పై జూన్ 15న ప్రత్యేక కార్యక్రమాలు చేపడతాం. ఆగస్టు 6 నుంచి 15 వరకు పాదయాత్రలు చేపట్టాలి. రాష్ట్రంలో బలమైన 40 నియోజకవర్గాలను గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో పాదయాత్రలు చేపట్టాలి. కేంద్రం అనుసరిస్తున్న విధానాలు, కేంద్ర.. రాష్ట్ర వైఫల్యాలు ఆయా ప్రాంతాల్లో ఉన్న స్థానిక సమస్యలను పాదయాత్రల్లో ప్రస్తావించాలి. సెప్టెంబర్ 28వ తేదీన చలో దిల్లీ కార్యక్రమం ఉంటుంది' అన్ని అన్నారు.

# నల్గొండకు కొత్త కళ కళ


## ఒకే రోజు బాధ్యతలు స్వీకరించిన ముగ్గురు కీలక అధికారులు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్లగొండ జిల్లా పాలనా యంత్రాంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. జిల్లా విద్యాశాఖ, రెవెన్యూ, వ్యవసాయ శాఖలకు నూతన బాధ్యులు రావడంతో సోమవారం నాడు కలెక్టరేట్ కార్యాలయాలు కొత్త సిబ్బందితో సందడిగా మారాయి. ప్రభుత్వ బదిలీల ఉత్తర్వులలో భాగంగా ముగ్గురు ఉన్నతాధికారులు సోమవారం జిల్లాలో తమ విధులను అధికారికంగా స్వీకరించారు. నల్లగొండ జిల్లా నూతన డీఈవోగా సుషేందర్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన రంగారెడ్డి జిల్లా డీఈవోగా పనిచేశారు. గత 2019 నుండి 2026 వరకు దాదాపు ఏడేళ్ల పాటు నల్లగొండ జిల్లా డీఈవోగా సుదీర్ఘకాలం సేవలందించిన బొల్లారం బిక్షపతి బదిలీ అయ్యారు. ఆయన తాజా బదిలీల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు. జిల్లా కొత్త డీఆర్వోగా ఆర్. దశరథ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇంతకాలం చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఇంచార్జ్ ఆఫీసర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించిన దశరథ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ డీఆర్వోగా బదిలీ చేసింది.కాగా, ఇప్పటివరకు నల్లగొండ ఆర్డీవోగా ఉంటూనే అదనంగా ఇన్చార్జ్ డీఆర్వోగా కొనసాగిన అశోక్ రెడ్డి నుంచి ఆయన బాధ్యతలను స్వీకరించారు.జిల్లా అన్నదాతలకు అండగా నిలిచే వ్యవసాయ శాఖకు కూడా కొత్త బాస్ వచ్చారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా వి. వినోద్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ?గతంలో ఇక్కడ పనిచేసిన శ్రవణ్ కుమార్ పదోన్నతి (ప్రమోషన్) పొంది హైదరాబాద్‌లోని కమిషనరేట్‌కు డిప్యూటీ డైరెక్టర్ గా బదిలీ అయ్యారు. కమిషనరేట్‌లో పనిచేస్తున్న వినోద్ కుమార్‌ను ప్రభుత్వం నల్లగొండ డీఏఓగా నియమించింది.

### జిల్లా పురోగతిపై ఆశలు...

అనుభవజ్ఞులైన అధికారులు కీలక స్థానాల్లో బాధ్యతలు చేపట్టడంతో జిల్లా విద్యా రంగం, భూపరిపాలన, వ్యవసాయ రంగాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని జిల్లా ప్రజలు, సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు తోటి సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.







epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 19 సంచిక : 78 | 02-06-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00





తెలంగాణపై విషం

## చిమ్ముతున్న పవన్ కళ్యాణ్

- హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ ఏంటి ?
- తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా
- బిజెపి ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

2

# వర్షాభావంపై రైతులకు అవగాహన

- నీటి వినియోగం తక్కువున్న పంటలపై వివరణ
- పంటల మార్పిడి, వైవిధ్యంపై రైతులకు తెలియచేయాలి
- దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునరుద్దరణ
- అత్యవసర పనుల కోసం వేయికోట్ల నిధులతో పనులు
- వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో సిఎం సమీక్ష
- స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..



వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియ జేయాలని సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఆరోగ్య, హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు.





ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ

## పేచీ లేదు

- పేచీ కేవలం అక్కడి నాయకులతోనే
- ఇక్కడ వేలు పెడతా..గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం
- పవన్ కళ్యాణ్‌కు టిఆర్ఎస్ అధినేత్రి కవిత ఘాటు హెచ్చరిక

2వ పేజీలో

## సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు జడ్జిలు

కేంద్రన్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ,

సుప్రీం కోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్లు కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ వెలువరించింది. ఈ జాబితాలో సీనియర్ న్యాయవాది వి మోహన, ప్రస్తుతం బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, ప్రస్తుత పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు,ప్రస్తుత మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్ , జమ్మూకశ్మీర్ హైకోర్టు సీజే జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. ఇటీవలే సీజేఐ నేతృత్వంలోని కొలీజియం వీరి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీరిలో వి. మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాది. న్యాయవాది మోహన 1988లో కోయంబత్తూరు లా కాలేజీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థి. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్‌ల వద్ద జూనియర్‌గా ఉన్నారు. 1996లో ఏఓఆర్ పరీక్ష పాసైన తర్వాత దిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా ప్రాక్టీస్ ప్రారంభించారు. వివిధ కేసుల్లో సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబల్, కె.కె.వేణుగోపాల్, పి.చిదంబరం, అరుణ్‌జైట్లీ, అంద్యార్జునలతో కలిసి పనిచేశారు. 2015 ఏప్రిల్ 23న సీనియర్ న్యాయవాది హోదా పొందారు.



ధాన్యం

## సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు

2 లో..

నేడు ఢిల్లీలో ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడి

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు.



## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

ఆమెరికా దళాల దాడులతో మొదటికొచ్చిన వ్యవహారం

2



2

## కుటుంబంలో చిచ్చు పెట్టిన ఫోన్ ట్యాపింగ్

బిఆర్ఎస్ నిర్వాకంపై మండిపడ్డ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

తెలంగాణలో బిజెపికి

## అధికారం కల్ల

2



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# జనాభా కాదు.. మౌలిక వసతులు ఆలోచించండి !

**దేశంలో ప్రస్తుతం ఉన్న జనాభాకే సరైన మౌలిక సదుపయాలు లేవు. విద్య,వైద్యం అందించే స్థితిలో ప్రభుత్వాలు లేవు. అలాగే నిత్యావసరాలు అందడం లేదు. ఉండడానికి ఇల్లు లేదు. దేశంలో అత్యధిక జనాభాకు కనీస గూడు కూడా కరువే. ఘనత వహించిన పాలకుల తీరు కారణంగా ప్రజలు నానా అగచాట్లు పడుతున్నా పాలకులకు పట్టింపు లేదు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా, వాటిని సకాలంలో సేకరించే యంత్రాంగం లేదు. ఉన్న జనాభాను పనులకు ఉపయోగించుకునే తెలివి లేకుండా పోయింది. ఇదంతా కూడా కేవలం వ్యవస్థాగత లోపంతో పాటు, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం, పరిపాలనానుభం లేకపోవడం ప్రధాన కారణంగా చూడాలి. ఇలాంటి సమయంలో ఈ మధ్య ఎపి సిఎం చంద్రబాబు పిల్లలను కనండి.. డబ్బులు పడేస్తాను అంటూ ప్రచారంతో ఊదరగొడుతున్నారు.**

తను ఒక్క కొడుకునే కన్నాడు. తన కొడుకు లోకేశ్ కూడా ఒక్క పిల్లాడిని కని మిన్నకున్నారు. చంద్రబాబు పిలుపు ఇంటికి పనికిరాదా అన్నది చెప్పాలి. కనీస మౌళిక వసతులు కల్పించేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారా అన్నది చెప్పాలి. ఇవేవీ కల్పించ కుండా పిల్లలను కని పడేసతే వారికి తిండి,బట్ట, చదువుసంధ్యా, వైద్యం ఎవరు అందిస్తారో చెప్పాలి. ఇందుకు గ్యారెంటీ ఇవ్వగలరా అన్నది చెప్పాలి. ఇప్పుడున్న పిల్లలకు ఈ రకమైన వసతులు కల్పించడానికి ఏం చేస్తున్నారో చంద్రబాబుతో సహా పాలకులంతా ప్రకటించాలి. దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకుని వెళ్లే బదులు ఇలా తిరోగమనం వైపు తీసుకుని వెళ్లే యత్నంలో రాజకీయ కోణం తప్ప మరోటి లేదు. జనాభా నియంత్రణ లేకపోవడంతో దేశంపై ఎంతగా భారం పడుఉతందో చెప్పడం లేదు. ప్రజలు త్యాగాలు చేస్తుంటే... నాయకులు భోగాలు అనుభవిస్తున్నారు. కేవలం సీట్లు పెంచుకోవడం అన్న ధ్యాస తప్ప మరోటి లేదు. జనాభా పెరిగితే రేపటి అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లలో కోత ఉండదన్న దురుద్దేశం ఇందులో దాగి ఉందనడంలో సందేహం లేదు. దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల రేటు గణనీయంగా తగ్గిన కారణంగా నియోజక వర్గాల పునర్విభజన జరిగితే, నష్టపోతాం కనుక జనాభాను పెంచాల్సి ఉందని,అందుకు మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలని చంద్రబాబు నాయుడు సెలవిచ్చారు. ఎక్కడకు వెళ్లినా , కార్యక్రమం ఏదైనా జనాభా పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చబుతున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కనే మహిళలకు, పిల్లలకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటించారు. మూడవ సంతానానికి రూ.30 వేలు, నాల్గవ సంతానానికి రూ.40 వేలు నగదు సహాయం చేస్తామని, ఆర్థికాభివృద్ధి బాగుంటే మరింత ఎక్కువ ఇవ్వడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. అసలు ఈ పిల్లలను కనడానికి కనీసం ఆస్పత్రి సౌకర్యాలు లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. ముందుగా ఆయా గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా రావడం లేదు. ఎవరి ప్రయోజనాల కోసం మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలో చెప్పాలి. పిల్లను కనడం వల్ల వచ్చే సౌలభ్యం ఏమిటో చెప్పాలి. ఈ ప్రోత్సాహకాలు ప్రకటించడం ద్వారా గ్రామీణ మహిళల కుటుంబాల్లో డబ్బు కోసం ఒత్తిడి పెరుగుతోంది. ఈ విషయం చంద్రబాబు గ్రహించినట్లు లేదు.ప్రోత్సాహకాలు మాత్రమే మహిళలు ఆరోగ్యంగా, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి, పిల్లలు సురక్షితమైన వాతావరణంలో పెరగడానికి అవకాశాలు కల్పిస్తాయని భరోసా ఇవ్వగలరా అన్నది చెప్పాలి. కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రామికులను సరఫరా చేయడానికి, మహిళలను ఇంటికి పరిమితం చేయడానికి మాత్రమే ఇది ఉపయోగ పడుతుంది. దేశ జనాభా ఇప్పటికే విపరీతంగా పెరిగింది. బాల్యం అంతా వెట్టిలో సాగుతోంది. జనాభా పెరుగుదల దేశంలో అసమానతలను పెంచింది.



నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అభద్రత, హింస, అత్యాచారాలు, అశాంతి పెరిగినట్లుగా అన్ని గణాంకాలు, నివేదికలు తెలియచేస్తున్నాయి. మహిళల విద్య, ఉపాధి, పౌష్టికతకు సంబంధించిన అంశాలలో వెనకబడుతున్నాం. ఇటువంటి దుర్భర పరిస్థితులలో ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని సూచించడం ద్వారా గ్రామీణ కుటుంబాల్లో భారం మోపడం తప్ప మరోటి కాదు. పిల్లను కనడానికి సరైన ఆస్పత్రులు లేవు. పెంచడానికి సరైన భద్రత లేదు. పెంచిన తరవాత చదివించేందుకు సరైన పాఠశాలలు లేవు. వారిని సమర్థులైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అనువైన వాతావరణం లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే మహిళలు పిల్లల్ని కనే క్రమంలో శారీరక, మానసిక మార్పులు, ఒత్తిళ్లకు లోనుకావాల్సి ఉంటుంది. వాటిని అధిగమించడానికి అవసరమైన వైద్యం ఎక్కువ శాతం మహిళలకు అందుబాటులో లేదు. మరీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన మహిళలకు ఇలాంటి సమస్య ఎక్కువ. డోలీ లేకుండా గర్భిణిని తరలించే సౌకర్యం కల్పించని పాలకులు ఇఇ గుర్తుకు రావడం లేదు. సమాజంలో మార్పులు వస్తున్నా, ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగినా ఇంకా మహిళలలు అణచివేతకు గురవుతున్నారు. 21 ఏళ్లు నిండినప్పటి నుంచి మహిళల మీదపెళ్లి ఒత్తడి పెరుగుతంది. పెళ్లి అయితే పిల్లలను కనమని ఒత్తిడి కుటుంబ సభ్యుల నుంచి ఉంటుంది. ఇక ప్రోత్సాహకాలు ఇస్తున్నారంటే ఆ ఒత్తిడి మరింత తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే చాలా మంది మహిళలు కెరీర్, కుటుంబం రెండింటిని బ్యాలెన్స్ చేసుకోవడంలో అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారు. వెనకటికి లాగా ఉమ్మడి కుటుంబాలు లేవు. నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు అందరికీ అందుబాటులో ప్రభుత్వ అజమాయిషీలో తీసుకుని రావడంపై ముందుగా పాలకలు దృష్టి సారించాలి. ఇస్తామన్న ప్రోత్సాహక డబ్బు ఇందుకోసం వెచ్చించాలి. అందరూ ఉపాధిని హక్కుగా పొందగలిగేలా పరిస్తితిని సృష్టించాలి. స్కూళ్లతో పాటు ఆటస్థలాలు, పార్కులు, సాంస్కృతిక వికాసం కోసం లైబ్రరీలు, పాటలు, డాన్సులు నేర్పే సంస్థలను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. అప్పుడు జనాభా నియంత్రణను ఎవ్వరు కూడా పాటించరు.

# పంట పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చవద్దని భూ సారం దెబ్బతింటుంది

## ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి ప్రభుత్వం కృషి చేస్తుంది - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**రాయికల్ జూన్ 1 (అక్షర కలం):**

రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతులకు జీలుగా విత్తనాలను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి



ప్రభుత్వం కృషి చేస్తుందని,చల్గల్ వాలంతరి వ్యవసాయ క్షేత్రానికి 2కోట్లు నిధులు ముఖ్యమంత్రి మంజూరు చేశారని అన్నారు. గతం లో హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులు చల్గల్ వాలంతరి లో శిక్షణ పొందారని గుర్తుచేశారు. ప్రధాన మంత్రి సైతం ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి కృషి చేస్తున్నారు అని అన్నారు.రాష్ట్రంలో అత్యధిక వడ్ల సాగులో రెండవ స్థానంలో జగిత్యాల జిల్లా ఉందన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో 100 కోట్ల మొక్కజొన్న కొనుగోలు చేశామని,కేంద్రం మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటుందని, వడ్లు మక్కలు కేంద్రం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేయక రైస్ మిల్లుల్లో ధాన్యం నిల్వలు ఉన్నాయని,ౕ ౹ైతులకు ఇబ్బందిగా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం 4వేల కోట్ల మక్కలు కొనుగోలు చేసిందని అన్నారు.రైతులు పచ్చిరొట్ట విత్తనాలు ఉపయోగించుకోవాలని ,పంట దిగుబడి పెంచుకోవాలని అన్నారు. పంట పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చవద్దని భూ సారం దెబ్బతింటుంది అని అన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ .

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,01)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు నారాయణపేట జిల్లా పోలీసులు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. ముందస్తు భద్రత



చర్యల్లో భాగంగా ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో మరియు మక్తల్ బస్టాండ్ రైల్వే స్టేషన్ ముఖ్య ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్ బృందం, పోలీసు జాగిలాల సహాయంతో సమగ్ర తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ, బస్టాండ్, ప్రధాన చౌరస్తా, జనసమ్మర్దం అధికంగా ఉండే ప్రాంతాలు మరియు ఇతర ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పేలుడు పదార్థాలు లేదా ఇతర అనుమానాస్పద వస్తువులు ఉన్నాయా అనే కోణంలో ప్రతి ప్రాంతాన్ని ప్రత్యేక పరికరాలతో తనిఖీ చేశారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా జిల్లా పోలీసు శాఖ అన్ని అవసరమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, సంచులు లేదా వాహనాలు కనిపించినట్లయితే వాటిని తాకకుండా వెంటనే సమీప పోలీసు అధికారులకు లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు.అలాగే ప్రజలు వదంతులను నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని కోరారు. ప్రజల సహకారంతోనే శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమవుతుందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అందరూ సంతోషంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీలలో బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో పురుష అహంకారానికి బలైన బాధిత మహిళలకు యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ సభ్యులు - అన్న ప్రసాదాల వితరణ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి**

ఖమ్మం: సమాజంలో పురుష అహంకారం, కుటుంబ వేధింపులు మరియు వివిధ అన్యాయాలకు గురైన బాధిత మహిళలకు యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ అండగా



నిలుస్తూ శక్తి సదన్ ఆశ్రమంలో భాదిత మహిళలకు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కత్తి నెహ్రూ గౌడ్, షేక్ జాఫర్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్యాయాలను సమాజం ఖండించాలని, బాధిత మహిళలకు ప్రతి ఒక్కరూ మానసికంగా మరియు ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు. మహిళల ఆత్మగౌరవం కాపాడటానికి సామాజిక చైతన్యం అవసరమని తెలిపారు.కార్యక్రమంలో యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ వైస్ ప్రెసిడెంట్ వి.డి.ఐ. జయరాజ్, సహాయ కార్యదర్శి రాకం శ్యామ్ బాబు, ట్రెజరర్ బోగా గిరి, సభ్యులు మంద వెంకటేశ్వర్లు, జైసన్, సాయి, సైదరావు హబీబ్, జబ్బార్, డాక్టర్ నర్సింహారావు, బాబా, శక్తి సదన్ సభ్యులు ప్రభావతి, మానస తదితరులు పాల్గొన్నారు. బాధిత మహిళలు తమకు అండగా నిలిచిన యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి.....జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన కన్నేటి రంగయ్య ముచ్చర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 255, 262లో ఆరు ఎకరాల 20 గుంటలు వ్యవసాయ సాగు భూమి ఉందని, ఈ పొలంలోకి వెళ్ళుటకు దారి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన ఎం.వెన్నెల తనకు తల్లి తండ్రులు లేరని, 10వ తరగతి ఉత్తీర్ణత 493 మార్కులతో సాధించడం జరిగిందని, తనకు ఎం.పి.హెచ్.డబ్ల్యూ లో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.సి.ఓ బీసీ సంక్షేమ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారుచింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులకు అందించే ప్రసూతి ఆర్థిక సహాయం తనకు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లేబర్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి రోడ్లపై హద్దుమీరి ప్రవర్తించిన యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ గెలుచుకున్న ఆనందంలో ఖమ్మం నగరంలో అర్ధరాత్రి రోడ్లపై హద్దుమీరి ప్రవర్తించిన యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు




నమోదు చేసి అదుపులోకి తీసుకునట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.గత రాత్రి ఖమ్మం జడ్పీ సెంటర్లో కొంతమంది యువకులు రోడ్లపైకి వచ్చి మోటార్ సైకిల్ పై త్రిబుల్ రైడింగ్, విన్యాసాలు చేస్తూ చక్కర్లు కొడుతూ సైలెన్సర్ల మోతతో రోడ్లపై వెళ్లే ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలిగించి టపాసులు కాలుస్తూ ప్రజలకు భయాందోళన గురి చేసిన ఏడుగురు యువకుల పై సిటీ పోలీస్ పబ్లిక్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఐదు మోటర్ సైకిల్ లను సీజ్ చేసినట్లు తెలిపారు. సిసిటీవీ ఫుటేజ్ ఆధారంగా మరి కొంతమంది యువకులను గుర్తించి కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు పుట్టినరోజు పేరిట, పార్టీలు చేసుకుంటూ అర్ధరాత్రి సమయాల్లో నగరంలో తాగి రోడ్లపై ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కేసులు నమోదు చేయడం తప్పవని అన్నారు. చదువుకునే యువత కేసుల్లో ఇరుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండా పోతాయని, తల్లిదండ్రులు కూడా పిల్లల్ని రాత్రి పది గంటల తర్వాత బైక్ లు ఇచ్చి బయటకు పంపవద్దని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మైనర్ యువకులకు 2 వీలర్స్ ఇస్తే మైనర్ల తో పాటు తండ్రి, వాహన యజమాని పై కేసులు నమోదు అవుతాయని ఇన్స్పెక్టర్ తెలిపారు.

# గిరిజనకుటుంబాలకు సంక్షేమ పథకాలు అందేలాచూడాలి... ఐటిడిఎ.పిఓ.బి.రాహుల్,


**అక్షర కలం / భద్రాచలం**

సుదూర ఆదివాసి గిరిజన గ్రామాల నుండిగిరిజనదర్బార్.లోదరఖాస్తులు చేసుకొన్న గిరిజనులకు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకుప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్అధికారులు కృషిచేయాలనిఐటిడిఏప్రాజెక్టుఅధికారిబి.రాహుల్,సంబంధితఅధికారులకు ఆదేశించారు.సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలోవివిధ సుదూరప్రాంతాలనుంచివచ్చినగిరిజనుల నుండి ఆయన యూనిట్ అధికారులసమక్షంలోఅర్జీలుస్వీకరించిసంబంధితఅధికారులకు పంపుతూ వీలైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికికృషిచేయాలనిఆయనఅన్నారు.ఈరోజుగిరిజనులుగిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలలో పోడుభూములపట్టాలలోపేర్లుమార్పుకొరకు,రైతుబంధురుణాలకొరకు, వ్యక్తిగత సమస్యలు,భూ సమస్యలు మరియుగిరిజనగ్రామాలలోవ్యవసాయం చేసుకోవడానికి కరెంటు,బోరు, మోటారుకొరకుమరియుమారుమూల గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యంకల్పించుటకొరకు,నూతనంగా మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకొనుటకొరకు,దీర్ఘకాలికజబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయంఇప్పించుటకొరకు,స్వయం ఉపాధిద్వారాజీవనోపాధిపెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించుకోవడానికి డైలీ వేజ్ వర్కర్ గా అవకాశం కల్పించడం కొరకు, గురుకులపాఠశాలల్లోసీట్లుఇప్పించుట కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యంకల్పించుటకొరకు,తమపొలాలలో బోర్లు తవ్వించుకోవడానికి అనుమతి కొరకు, గిరిజనులుఅర్జీలు సమర్పించారనిఆయనఅన్నారు.గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలుఅందించడానికికృషిచేస్తామని ఆయనఅన్నారు.ఈకార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,ఎస్ డిసిఆనందకుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఎఫ్ డిసిఉదయ్.కుమార్,కొండరెడ్లఅధికారి గన్యా,ఏపీఓ పవర్ వేణు, ఏడిఎంహెచ్ఓ సైదులు,ఎల్ టి ఆర్ డిటిమనిధర్,డిఎంజిసిసిసమ్మయ్య ,మిషన్.భగీరథఏఈఈనారాయణరావు,ఆర్సిఓగురుకులంఅరుణకుమారి,జేడీఎం హరికృష్ణ,ఏవో సున్నం. రాంబాబు,మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హౌసింగ్ ఏఈ హేమంత్,ఇతర శాఖల సిబ్బంది మబ్బు ప్రసాద్, నరేందర్,వెంకటేశ్వర్లు,సుప్పల్ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట





# శ్రేయస్ అయ్యర్ సిస్టర్‌పై దారుణమైన ట్రోలింగ్..

మన దేశంలో క్రికెట్ అంటే ఒక ఎమోషన్, ఐపీఎల్ అంటే ఒక పండగ. కానీ ఈ మధ్య కాలంలో కొంతమంది నెటిజన్లు, క్రికెట్ లవర్స్ చూపిస్తున్న అతి సోషల్ మీడియాలో హద్దులు దాటుతోంది. గెలిస్తే ఆకాశానికి ఎత్తేయడం, ఓడిపోతే ప్లేయర్ల ఫ్యామిలీ మెంబర్స్‌ని టార్గెట్ చేయడం ఒక దారుణమైన ట్రెండ్‌గా మారిపోయింది. ఐపీఎల్ 2026 లీగ్ స్టేజ్ ముగిసేసరికి పంజాబ్ కింగ్స్  కేవలం ఒక్కటంటే ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ రేస్ నుండి తృటిలో తప్పుకుంది. ఈ ఓటమి తెచ్చిన ఫ్రస్ట్రేషన్‌ను కొంతమంది సోకాల్డ్ క్రికెట్ లవర్స్.. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సిస్టర్ శ్రేష్ఠ అయ్యర్‌పై చూపించడం మొదలుపెట్టారు. ఆమెను టార్గెట్ చేస్తూ దారుణమైన ట్రోలింగ్, పర్సనల్ అటాక్స్‌కు దిగారు. అసలు ఈ రచ్చ అంతా ఎక్కడ స్టార్ట్ అయిందంటే.. ఐపీఎల్ 2026 ఫస్ట్ హాఫ్‌లో పంజాబ్ కింగ్స్ దుమ్ము రేపింది. ఆడిన మొదటి ఏడు మ్యాచ్‌ల్లో ఆరు మ్యాచ్‌లు గెలిచి టేబుల్ టాప్‌లో దూసుకుపోయింది. ఆ టైమ్‌లోనే కోల్‌కతా నైట్ రైడర్స్ , పంజాబ్ కింగ్స్ మధ్య జరగాల్సిన ఒక మ్యాచ్ వర్షం వల్ల పూర్తిగా రద్దయింది. రూల్స్ ప్రకారం ఇరు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. ఆ సంతోషంలో శ్రేష్ఠ అయ్యర్ పంజాబ్ కింగ్స్ జెర్సీ వేసుకుని ఒక ఫన్నీ ఇన్‌స్టాగ్రామ్ రీల్ చేసింది. "మేం పంజాబీలం, మా మనసు చాలా పెద్దది.. అందుకే కేకేఆర్‌కు ఒక పాయింట్ గిఫ్ట్ ఇచ్చాం" అంటూ సరదాగా ఒక వీడియో పోస్ట్ చేసింది. అప్పట్లో కేకేఆర్ అభిమానులు సీరియస్ అవ్వడంతో ఆ వీడియోను డిలీట్ కూడా చేసింది. కానీ సీన్ కట్ చేస్తే.. సెకండ్ హాఫ్‌లో పంజాబ్ టీమ్ వరుసగా ఆరు మ్యాచ్‌లు ఓడిపోయి, సరిగ్గా అదే ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ రేస్ నుండి అవుట్ అయిపోయింది. ఇక అంతే.. నెటిజన్లు ఆ పాత వీడియోను మళ్లీ బయటకు తీసి, శ్రేష్ఠను ఘోరంగా ట్రోల్ చేయడం స్టార్ట్ చేశారు. ఈ ట్రోలింగ్ కేవలం సోషల్ మీడియా కామెంట్లు, మీమ్స్‌తో ఆగిపోలేదు. ఇన్‌స్టాగ్రామ్ దాటి ఆమె పర్సనల్ లైఫ్‌ను, ప్రొఫెషన్‌ను డిస్టర్బ్ చేసే వరకు వెళ్ళింది. కొందరు సైకో నెటిజన్లు ఏకంగా శ్రేష్ఠ పని చేసే ఆఫీస్‌కు ఫోన్ నెంబర్లు పట్టుకుని మరీ కాల్స్ చేయడం స్టార్ట్ చేశారు. ఆఫీస్ స్టాఫ్‌ను, అక్కడ చదువుకునే స్టూడెంట్స్‌ను, ఆమె ఫ్యామిలీని ఏ టైమ్ పడితే ఆ టైమ్‌లో ఫోన్లు చేసి అసభ్య పదజాలంతో తిడుతూ వేధించడం మొదలుపెట్టారు. ఒక చిన్న సరదా వీడియోకు ఇంతలా పర్సనల్ వేధింపులకు దిగడం టోటల్ క్రికెట్ అభిమానులకు ఒక మచ్చలా మారింది. ఈ దారుణమైన వేధింపులపై శ్రేష్ఠ అయ్యర్ అస్సలు తగ్గలేదు. ఇన్‌స్టాగ్రామ్‌లో రెండు భాగాల వీడియోను రిలీజ్ చేస్తూ ట్రోలర్ల తాట తీసింది. "మిమ్మల్ని చూస్తే నాకు జాలేస్తోంది. నాపై కోపం ఉంటే నన్ను తిట్టండి, నా అకౌంట్లో కామెంట్ చేయండి. అంతేగానీ నేను పని చేసే ఆఫీస్‌కు ఫోన్లు చేసి, నా కొలీగ్స్‌ని, నా స్టూడెంట్స్‌ని, నా ఫ్యామిలీని తిడుతూ వేధించడం ఏంటి? ఆపండి ఈ సైకోయిజం!" అంటూ ఘాటుగా స్పందించింది. అలాగే, "నేను చేసిన రీల్ కేవలం ఫన్ కోసం చేసింది మాత్రమే. నా వెనుక ఎలాంటి బ్యాడ్ ఇంటెన్షన్స్ లేవు. నా తమ్ముడు కూడా ఒక ప్రొఫెషనల్ క్రికెటరే, కాబట్టి నాకు ప్రతి ప్లేయర్ అంటే రెస్పెక్ట్ ఉంది. నా తమ్ముడు గెలిచినా, ఓడినా నేను ఎప్పుడూ అతడికి సపోర్ట్‌గా నిలబడతా" అని బోల్డ్‌గా ఆన్సర్ ఇచ్చింది.





# చరిత్ర సృష్టించిన నొవాక్ జకోవిచ్

## ఫ్రెంచ్ ఓపెన్‌లో నొవాక్ జకోవిచ్ శుభారంభం

సెర్బియన్ టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. అతడు మాజీ టెన్నిస్ ప్లేయర్ రోజర్ ఫెదరర్ ఆల్?టైమ్ రికార్డ్?ను బ్రేక్ చేశాడు. ప్రస్తుతం రోలాండ్ గారోస్ (ఫ్రెంచ్ ఓపెన్?) 2026లో ఆడుతున్నాడు. అయితే ఈ టోర్నీలో తొలి మ్యాచ్?లో బరిలోకి దిగడంతోనే నొవాక్? తన కెరీర్?లో అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. మే 24న ఫ్రెంచ్ ఓపెన్ ప్రారంభమైంది. ఈ టోర్నీలో తొలి రోజే నొవాక్ తన మొదటి పోరులో ఫ్రెంచ్ ఆటగాడు గియోవన్నీ మ్పెట్షి పెరికార్డ్‌ను ఢీ కొట్టాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక








# పెద్దిలో అప్పలసూరిగా జగపతిబాబు

అప్పలసూరిగా 'పెద్ది'లో తన నటనతో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు నటుడు జగపతి బాబు . రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జగపతిబాబు తన కెరీర్ గురించి మాట్లాడారు. మన కష్టానికి తగిన ఫలితం కచ్చితంగా లభిస్తుందన్నారు. సినిమా రంగంలో ఉన్నంత ఆనందం నాకు ఇంక ఎందులోనూ కనిపించదు. ఇందులో ఏదైనా సాధ్యమవుతుంది. సహజంగా నా జీవితంలో ప్రతిదీ ఆలస్యంగా వస్తుంది. కెరీర్‌లో కూడా మొదట ఫ్లాప్‌ల నుంచి హిట్‌లకు వచ్చాను. అందుకే పరాజయాలను పెద్దగా పట్టించుకోను. ఏదో ఒకరోజు విజయం తప్పక వస్తుంది నమ్ముతా. జీవితం మన అంచనాలకు అందదు. తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ తెలీదు. కానీ, ప్రతి ఒక్కరికి కష్టాలు కామన్‌గా ఉంటాయి. నేనూ ఎన్నో కష్టాలు పడ్డాను. ఇలా జరిగిందేంటని ఎప్పుడూ బాధపడలేదు. వాటి నుంచి ఏదో కొత్త పాఠం నేర్చుకున్నాను. కష్టానికి తగిన ప్రతిఫలం వస్తుందని ఎప్పుడూ నమ్ముతాను. బాధ వెనక సంతోషం కచ్చితంగా ఉంటుంది. నేను 2011 నుంచి 2013 వరకు ఎంతో బాధ అనుభవించా. దానికి తగిన సంతోషం ఇప్పుడు వచ్చింది. నా టైమ్ ఇప్పుడు స్టార్ట్ అయింది అనుకుంటున్నా అని జగపతి బాబు అన్నారు. సినిమాల విషయంలో ఎప్పుడూ ఒత్తిడికి గురి కాలేదని జగపతి బాబు ఈ సందర్భంగా తెలిపారు. ఫ్యామిలీ ఇష్యూ కాకుండా ఇంకా దేనిని పెద్ద సమస్యగా తీసుకోనని అన్నారు. 'పెద్ది'లో తనకు, రామ్ చరణ్‌కు  మధ్య ఉండే బంధం అందరికీ నచ్చుతుందన్నారు. చరణ్ అన్ని సినిమాలకు కష్టపడతారని.. ఈ చిత్రంలో శరీరాకృతిని మార్చుకోవడం కోసం మరింత ఎక్కువ శ్రమించారని చెప్పారు.

# దేవిశ్రీతో ప్రయాణం ముగిసినట్లేనా?

టాలీవుడ్ దర్శకుడు సుకుమార్– సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'ఆర్య'తో మొదలైన వీరి ప్రయాణం 'రంగస్థలం', 'పుష్ప' వంటి ఇండస్ట్రీ హిట్స్ వరకు చేరి తెలుగు సినీ పరిశ్రమలో ఓ ప్రత్యేకమైన ముద్ర వేసింది. సుకుమార్ సినిమాలకు దేవిశ్రీ ఇచ్చిన సంగీతం అనేక సందర్భాల్లో సినిమాకే హైలైట్‌గా నిలిచింది. అందుకే ఈ కాంబోకు అభిమానుల్లో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఇప్పటివరకు తన సినీ కెరీర్‌లో సుకుమార్ పూర్తి స్థాయిలో దేవిశ్రీ ప్రసాద్‌తోనే ప్రయాణించడం విశేషం. వీరిద్దరి మధ్య ఉన్న అండర్‌స్టాండింగ్, కథను సంగీతంతో మరింత ఎమోషనల్‌గా ఎలివేట్ చేసే తీరు ప్రేక్షకులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంది. అయితే ఇటీవల కాలంలో ఈ క్రేజీ కాంబినేషన్‌కు బ్రేక్ పడే అవకాశాలున్నాయంటూ ఫిలిం నగర్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ముఖ్యంగా 'పుష్ప–2' నిర్మాణ సమయంలో ఇద్దరి మధ్య కొన్ని విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరిగింది. సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలకు దేవిశ్రీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విషయంలో సుకుమార్ పూర్తిగా సంతృప్తి చెందలేదని, అందుకే కొన్ని భాగాలకు ఇతర సంగీత దర్శకుల సహాయం తీసుకున్నారనే టాక్ ఇండస్ట్రీలో వినిపించింది. ఈ పరిణామం దేవిశ్రీ ప్రసాద్‌ను అసంతృప్తికి గురిచేసిందని, ఆ బాధను ఆయన ఓ ఈవెంట్‌లో పరోక్షంగా వ్యక్తం చేశారనే చర్చ కూడా జరిగింది. ఇప్పుడు అదే చర్చ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా సుకుమార్ తెరకెక్కించబోయే తదుపరి  భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో కొత్త సంగీత దర్శకుడిని తీసుకోబోతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదే సమయంలో దేవిశ్రీ ప్రసాద్ 'ఎల్లమ్మ' సినిమాతో హీరోగా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతుండటం కూడా ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చింది. అంతేకాదు, పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రానికి దేవిశ్రీ పూర్తి స్థాయిలో సంగీతం అందించలేకపోయారని, అందుకే ఆ బాధ్యతలను థమన్‌కు అప్పగించారనే ప్రచారం కూడా ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ఒకప్పుడు వరుసగా దేవిశ్రీతో పనిచేసిన పలువురు స్టార్ దర్శకులు ఇప్పుడు ఇతర సంగీత దర్శకుల వైపు మొగ్గు చూపుతుండటంతో.. సుకుమార్ కూడా అదే దారిలో వెళ్తారా అనే ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం రామ్ చరణ్ – సుకుమార్ సినిమా ఇంకా స్క్రిప్ట్ దశలోనే ఉందని సమాచారం. కథ పూర్తిగా సిద్ధం కాకముందే సంగీత దర్శకుడిని ఫైనల్ చేసే పరిస్థితి లేదని తెలుస్తోంది.

# జాసన్ సంజయ్ దర్శకుడిగా సిగ్మా

త
మిళనాడు సీఎం, తమిళగ వెట్రి కజగం పార్టీ అధినేత విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మొదటి సినిమా 'సిగ్మా' విడుదల తేదీ తాజాగా ఖరారైంది. వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్న టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ మరియు ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ హై–ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలోకి రానుంది. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ. సుబాస్కరన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మైండ్ గేమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తుండగా, ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మనం కోల్పోయిన దాన్ని తిరిగి అదే స్థానంలో  వెతుక్కోవడం, దానికోసం ఎంత మూల్యం చెల్లించాల్సి వచ్చింది అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని చిత్ర యూనిట్ పేర్కొంది. కెనడాలోని టొరంటో ఫిల్మ్ స్కూల్‌లో ఫిల్మ్ మేకింగ్ కోర్స్ మరియు లండన్‌లో స్క్రీన్‌రైటింగ్ పూర్తి చేసిన జాసన్ సంజయ్, తన తండ్రి స్టార్ ఇమేజ్‌తో సంబంధం లేకుండా ఒక వైవిధ్యమైన కథాంశంతో మెగా ఫోన్ పట్టడం పరిశ్రమలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్ మరియు పోస్టర్లు సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. ఈ పాన్–ఇండియా ప్రాజెక్ట్ తెలుగు మరియు తమిళ భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# జల్ సంచయ్'లో నల్గొండకు రాష్ట్రంలో రెండో స్థానం





## అధికారులను అభినందించిన కలెక్టర్ చంద్రశేఖర్

## ప్రజావాణిలో 118 అర్జీల స్వీకరణ

## ఈ నెల 1 నుండి 12 వరకు 'పర్యావరణ వారోత్సవాలు.. గోడపత్రిక ఆవిష్కరణ.

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

జల్ సంచయ్ జల్ భాగీదారి కార్యక్రమంలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను అభినందించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆయన వివిధ అంశాల పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా జల్ సంచాయ్ జన్ బాగిదారి కార్యక్రమం కింద జిల్లాలో లక్ష 50,000 పనులు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించగా, లక్ష ఇరవై తొమ్మిది వేల పనులను పూర్తి చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. ఇందుకు కృషి చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, సిబ్బంది, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులను ఆయన అభినందించారు. అన్ని పథకాల అమలలో ఇదేవిధంగా అధికారులందరూ టీం వర్క్ చేసి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. అలాగే ఈనెల 1 నుండి 5 వరకు " స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమ విజయవంథానికి జిల్లా అధికారులందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన "స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా ఈ నెల 1 నుండి 12 వరకు పర్యావరణ వారోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా జూన్ 1న పర్యావరణంపై అవగాహన కల్పించడం, జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవం, నాలుగున విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాల నిర్వహణ, ఐదున పర్యావరణ దినోత్సవం, ఆరున ప్రకృతి కార్యక్రమాల నిర్వహణ, జూన్ 8న మౌలిక సౌకర్యాల కల్పన, 9న కమ్యూనిటీ పర్యావరణ కార్యక్రమాలు, 10న గ్రాస్ రూట్ పర్యావరణ కార్యక్రమాలు, 11న జూ మరియు వన్యప్రాణులు వన దర్శిని కార్యక్రమం, 12న వీటన్నిటిపై సమీక్ష ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి నూతనంగా ప్రవేశపెట్టనున్న ఆరోగ్య కార్డులు, సర్వీస్ రిజిస్టర్ల ఆన్లైన్ అప్డేషన్ కు సంబంధించి అన్ని శాఖల అధికారులు తక్షణమే ఐ ఎం ఎఫ్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులన్నీ జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 43, ఇతర శాఖలకు 75 మొత్తం 118 ఫిర్యాదులు వచ్చాయి.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఎఫ్ఓ ఎస్. రాజశేఖర్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పై రూపొందించిన గోడపత్రికను, అంతేకాక సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై రూపొందించిన నూతన నియమాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# పారుపల్లి,ఉప్పలపాడు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం





ఆత్మకూరు (ఎం) అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల పరిధిలోని పారుపల్లి, ఉప్పలపాడు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జూన్ 1న రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి పేద ప్రజలకు సొంతింటి కలను సహకారం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఈ సందర్భంగా పారుపల్లి,ఉప్పలపాడు గ్రామాలలో నిర్మించిన ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి సర్పంచ్ దయ్యాల మాధవి శ్రీనివాస్, ఉప్పలపాడు సర్పంచ్ చిన్నం బీరప్ప మరియు వార్డ్ మెంబర్లు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనం మధ్యన జననేత.. -- ఘనంగా రాజగోపాల్ రెడ్డి బర్త్డే



అక్షరకలం చౌటుప్పల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన 59వ జన్మదిన వేడుకలను క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తన 59వ పుట్టినరోజు సందర్భంగా భార్య లక్ష్మితో కలిసి క్యాంపు కార్యాలయ ఆవరణలో 59 మొక్కలను నాటారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తాన్ని విరాళంగా ఇచ్చిన యువకులను అభినందించారు. వేద పండితుల ఆశీర్వచనాల అనంతరం భార్య లక్ష్మి, కుమారుడు సంకీర్త్ రెడ్డి, కోడలు తరుణ్య, మనమరాలు వాన్య, ఇతర కుటుంబ సభ్యు లతో కలిసి కేక్ కట్ చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, పోలీస్ అధికారులు స్వయంగా వచ్చి శు భాకాంక్షలు తెలిపారు. శాలువాలు, బొకేలకు బదులు పేద విద్యార్థుల కోసం నోట్ బుక్స్, పెన్నులు తీసుకురావాలన్న ఎమ్మెల్యే పిలుపునకు స్పందించి అభిమానులు పెద్ద ఎత్తున స్టేషనరీని



బహూకరించారు.నా 59వ జన్మదినాన్ని నియోజకవర్గ ప్రజలు, కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తపరిచారు.







# ఆలేరులో ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశాలు

## పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరు అక్షర కలం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్ల" పథకంలో భాగంగా జూన్ 1న ఆలేరు పట్టణంలో నిర్వహించిన సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.?పట్టణానికి చెందిన కొనపురం రేణుక సాయిలు, అంకిరెడ్డి సమ్మయ్య, చింతకింది వాణిల ఇళ్లలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, పాలు పొంగించి గృహప్రవేశాలు చేయించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టుబట్టలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.?ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పారదర్శకంగా కృషి చేస్తాం." ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



అక్షరకలం దేవరకొండ

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మరోసారి తన ఉదారతను, మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలు అకస్మాత్తుగా ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌లపై ప్రయాణిస్తున్న వారు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు.అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్ రోడ్డుపై ప్రమాదాన్ని చూసి వెంటనే తన కాన్వాయ్‌ను ఆపారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వాహనం దిగి, క్షతగాత్రుల వద్దకు చేరుకుని వారిని పరామర్శించారు. ప్రమాద తీవ్రతను గమనించిన ఆయన, సమయం వృధా చేయకుండా తన సొంత వాహనంలోనే క్షతగాత్రులను ఎక్కించి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణమే అత్యవసర, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదం జరిగితే సాధారణంగా వెళ్ళిపోయే ఈ రోజుల్లో, ఒక బాధ్యతాయుతమైన ప్రజాప్రతి నిధిగా ఉండి, స్వయంగా బాధితులను ఆదుకుని ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే బాలు నాయక్ పై పట్టణ ప్రజలు మరియు ప్రత్యక్ష సాక్షులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుని ఆయన నిజమైన ప్రజా నాయకుడిగా నిలిచారని స్థానికులు కొనియాడారు.

# నర్సాపురంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

అక్షరకలం వలిగొండ

మండలంలోని నర్సాపురం గ్రామంలో, సామూహిక లక్ష నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారురాలు పడకంటి భాగ్యమ్మ నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని సర్పంచ్ కావటి మంజుల ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడం సంతోషంగా ఉందని, ఇందుకు గాను సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు లబ్ధిదారురాలు భాగ్యమ్మ ధన్యవాదాలు తెలిపారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, ఉప సర్పంచ్ మహేష్, పంచాయతీ సెక్రెటరీ చంద్రమౌళి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం కోతలు

## తాలు, వెట్ లాస్ పేరుతో బ్యాగుకు 4 కిలోల వరకు అదనపు దోపిడీ.?

## నల్లగొండ జిల్లా రైతులకు కోట్ల రూపాయల నష్టం.!

## జీవో ఎంఎస్ నెంబర్ 17 ప్రకారం చర్యలు తీసుకోవాలని

## గోలి సైదులు డిమాండ్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు తుంగలో తొక్కారని పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి గోలి సైదులు ఆరోపించారు. సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ 4 అక్టోబర్ 2025 న జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 17 మార్గదర్శకాలకు విరుద్ధంగా పలు కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి అదనంగా ధాన్యం సేకరిస్తూ అన్నదాతల పొట్ట కొడుతున్నారు. తాలు, తరుగు పేరుతో జరుగుతున్న ఈ దోపిడీ వల్ల రైతులు కోట్ల రూపాయల మేర నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన జిల్లా



అదనం కలెక్టర్ శ్రీనివాస్ కు ప్రజావాణిలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయినా జీవో నిబంధనలను మీడియాకు తెలిపారు. గన్నీ బ్యాగుల బరువు.. ప్రతి 40 కిలోల గన్నీ బ్యాగుకు అదనంగా ఎక్కువ తూకం వేయాలని జీవోలో ఎక్కడా పేర్కొనలేదు. తాలు శాతం.. జీవోలోని 6.0 క్లాజ్ ప్రకారం గరిష్టంగా కేవలం 3శాతం వరకు మాత్రమే తాలు ఉండవచ్చు (అంటే 40 కిలోల బ్యాగుకు సుమారు 1.2 కిలోలు మాత్రమే). అధికారిక నిబంధనలు ఇలా ఉంటే, అనేక కొనుగోలు కేంద్రాలలో తాలు పేరుతో సుమారు 2 కిలోలు, వెట్ లాస్ (తేమ శాతం) పేరుతో మరికొంత అదనంగా కోత విధిస్తున్నారు. దీనివల్ల ఒక్కో గన్నీ బ్యాగుకు దాదాపు 4 కిలోల వరకు ధాన్యాన్ని రైతులు నష్టపోవాల్సి వస్తోంది. ఇది చాలదన్నట్టు, హమాలీల ఖర్చులను కూడా నియమాలకు విరుద్ధంగా రైతులతోనే భరింపజేస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో సుమారు 7.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగింది. ఈ లెక్కన ప్రతి 40 కిలోల బ్యాగుకు అదనంగా 4 కిలోల ధాన్యాన్ని దోపిడీ చేస్తే, జిల్లా వ్యాప్తంగా రైతులు నష్టపోయిన మొత్తం విలువ కోట్ల రూపాయలలో ఉంటుందని అన్నారు. జీవో 17 నిబంధనలను ఉల్లంఘించి రైతుల నుండి అదనంగా తీసుకున్న ధాన్యంపై జిల్లా, రాష్ట్ర స్థాయిలో తక్షణమే సమగ్ర విచారణ జరపాలని గోలి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధ్యులైన అధికారులపై, కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, అలాగే నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి వారికి తగిన పరిహారం లేదా బకాయి మొత్తాన్ని చెల్లించేలా ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. రైతు చెమటకు విలువ ఇవ్వాలి, రైతు నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలని ఆయన స్పష్టం చేశారు.

# పోటీ పరీక్షల అభ్యర్థులకు వరం

## రాకేష్ రెడ్డి ఈ-క్లాస్ రూమ్ ద్వారా ఉచిత కోచింగ్

## నేడు నల్గొండలో ఉచిత డెమో సెషన్

## ముఖ్య అతిథిగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

అక్షరకలం నల్గొండ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నల్గొండ జిల్లా విద్యార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు నాణ్యమైన శిక్షణను ఉచితంగా అందించేందుకు ఒక అద్భుతమైన అవకాశం వేదిక కానుంది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రత్యేక చొరవతో, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రతిష్టాత్మక 'చక్రవర్తి ఈ క్లాసురూమ్ ' భాగస్వామ్యంతో సరికొత్తగా రూపకల్పన చేసిన "రాకేష్ రెడ్డి ఈ క్లాస్ రూమ్ మొబైల్ యాప్‌ను నిరుద్యోగుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన అన్ని రకాల పోటీ పరీక్షల కోర్సులను అభ్యర్థులకు పూర్తిగా ఉచితంగా డిజిటల్ రూపంలో అందించనున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల నగరాలకు వెళ్లి వేలాది రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకోలేని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఈ యాప్ ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. ఈ యాప్‌ను ఎలా వినియోగించుకోవాలి? పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి ఎలాంటి ప్రిపరేషన్ స్ట్రాటజీలను (ప్రణాళికలను) అనుసరించాలనే విషయాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించేందుకు నేడు మధ్యాహ్నం 3 గంటలకు నల్గొండ పట్టణంలో ఒక భారీ ఉచిత డెమో సెషన్‌ను ఏర్పాటు చేశారు. నల్గొండ లోని హైదరాబాద్ రోడ్డు, వీటీ కాలనీలోని 'పిస్తా హౌస్' (4వ అంతస్తు) భవనంలో జరిగే ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తో పాటు బీఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు, ఇతర ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. తమ లక్ష్య సాధనలో తోడుగా నిలిచేందుకు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా లభిస్తున్న ఈ సువర్ణావకాశాన్ని నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

# మూడవసారి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీను నాయక్

అక్షరకలం చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా డాకు తండాకు చెందిన కరంటోతు శ్రీను నాయక్ మూడవసారి ఎన్నికయ్యారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఈ నియామకం జరిగింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, డీసీసీ జిల్లా అధ్యక్షుడు అండ్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా శ్రీను నాయక్ నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకంతో వరుసగా మూడోసారి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ మాజీ అధ్యక్షుడు ఆడెమ్ సంజీవరెడ్డి, మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులుగా కాసర్ల శ్రీనివాస్ రెడ్డి

అక్షర కలం,(చౌటుప్పల్):



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కాసర్ల శ్రీనివాస్ రెడ్డి కి నియామక పత్రాన్ని అందజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఆలేరు శాసనసభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులుగా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలపితం చేస్తానని పత్రికా ముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుంభం శ్రీనివాస్ రెడ్డి,మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్,చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు,అభిమాను లు,తదితరులు,పాల్గొన్నారు.

# టెట్ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదల

## జూన్ 16 నుంచి జూన్ 22 వరకు పరీక్షలు

హైదరాబాద్,

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష -2026 షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఈ పరీక్షలు జూన్ 16 నుంచి జూన్ 22 వరకు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం షిఫ్ట్ 9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ 2 గంటల నుంచి 4:30 గంటల వరకు ఉంటుంది. పరీక్షలను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. పేపర్-1, పేపర్-2 పరీక్షల తేదీలతో పాటు ఉత్తీర్ణత ప్రమాణాలను కూడా అధికారులు వెల్లడించారు. దీంతో పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు తమ ప్రణాళికలను మరింత మెరుగ్గా రూపొందించుకునే అవకాశం లభించింది. టీఎస్ టెట్ పరీక్ష మొత్తం 150 మార్కులకు నిర్వహిస్తారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులు కనీసం 60 శాతం మార్కులు సాధించాలి.బీసీ అభ్యర్థులు 50 శాతం మార్కులు పొందాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధిస్తే అర్హత పొందుతారు.

# జూన్ 3న జరిగే టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి...

## జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపు...

## ప్రతి మండలం,పట్టణాల నుండి జర్నలిస్టులు భారీగా తరలిరావాలి..

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ



జూన్ 3వ తేదీన నకిరేకల్ నియోజకవర్గ లో జరిగే టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు,సోమవారం నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలం,పట్టణం నుండి జర్నలిస్టులు ఈ మహాసభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి,వారి హక్కుల రక్షణ కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడే నమ్మకమైన సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు,ఈ మహాసభలలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు,అలాగే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడం. ఇంటి స్థలాలు,ఇండ్ల నిర్మాణం చేపట్టడం,

### హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించడం.

జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు,అలాగే నల్లగొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన ఈ ప్రతిష్టాత్మక మహాసభలకు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు విరాహత్ అలీ,కె. రాంనారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో నాగార్జునసాగర్ జర్నలిస్టు నాయకులు పాకాల నరసింహ, టి కె ప్రకాష్, కోడ అప్పారావు, సిహెచ్. యోబు రాజు,రవీంద్ర కుమార్,గోరంట్ల శివరామ ప్రసాద్,విజయ్,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం




నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా అధికారులందరూ సిబ్బందితో సహా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలపై ఆయన జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సంవత్సరం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకానున్నారని, ఉదయం 7: 45 నిమిషాలకు క్లాక్ టవర్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తారని, అనంతరం ఉదయం 8 గంటలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందన స్వీకరిస్తారని, అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని ,ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, వివిధ శాఖల ద్వారా ఆ శాఖల అభివృద్ధిని తెలియజేసే శకటాల ప్రదర్శన, ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాల ప్రధానం ఉంటుందని, అనంతరం ఆయా శాఖలు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను మంత్రి సందర్శిస్తారని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఎఫ్ఓ రాజశేఖర్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

# సిఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 01:

రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, రైస్ మిల్లుల నిర్వహకులు సిఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ఎస్ఆర్ఎం రైస్ మిల్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తో, గాయత్రి రైస్ మిల్ ను మండల తహశీల్దార్ పుష్పలత తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం సిఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని శ్రీరామ రైస్ మిల్ ను మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం దండేపల్లి మండలంలోని జై యోగేశ్వర రైస్ మిల్, దండేపల్లి, కొర్విచెల్మ లలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు బేష్......

- నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా అడుగులు....
- ఆరోగ్య పరీక్షల నిర్వహించుకున్న కలెక్టర్ ప్రతిమాసింగ్, అదనపు కలెక్టర్ నగేష్....
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....



**మెదక్ /కొల్చారం జూన్ 01(అక్షర కలం):-**

కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , సౌజన్యంతో మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరము,నిర్వహించారు.మేడ్చల్ మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసమైన వారికి ఉచిత మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, అదనపు కలెక్టర్ నగేష్ వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు వచ్చిందని ఈరోజు వైద్య శిబిరం ఏర్పాటు చేసి జిల్లా అధికారులతో పాటు ప్రజలకు అన్ని పరీక్షలు నిర్వహించుకున్నారని , అలాగే ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. శ్రీరాం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి శ్రీనివాస్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. శ్రీనివాస్ రావు, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, ఎస్సై సత్యనారాయణ, సభ్యులు శంకర్ దయాళ్ చారి, తోట శ్రీనివాస్, వేణు పాల్గొని పేషంట్లకు సేవలందించారు.

# మెదక్ పర్యాటక ప్రాంతాలకు పూర్వవైభవం....- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....



**మెదక్/ కొల్చారం మే 30(అక్షర కలం):-**

మెదక్ జిల్లాలోని పురాతన పర్యాటక ప్రదేశాలను పూర్వ వైభవంతో సంతరించుకునేలా తుది రూపు తీసుకువచ్చే విధంగా టూరిజం శాఖ సమన్వయంతో వసతులు కల్పించేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. శనివారం వీడియో సమావేశ హాల్లో మెదక్ పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై డెక్కన్ టెరైన్ స్వచ్ఛంద సంస్థ , మీర్ ఖాన్ సభ్యులు ఈడియం సందీప్, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు జిల్లాలో పర్యాటక ప్రాంతాలను డెక్కన్ టెరైన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈడీఎం, యువజన క్రీడల నిర్వహణ అధికారి సందర్శించారని వారితో ఈరోజు సమావేశం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పర్యాటక ప్రాంతాలను సందర్శించి అనుభవాలను తెలుసుకోవడం జరిగింది అన్నారు. పర్యాటక ప్రాంతాలకుపూర్వ వైభవం తీసుకువచ్చేలా వసతులు కల్పనపై చర్చించడం జరిగింది అన్నారు. సమగ్ర ప్రణాళికలు రూపొందించుకొని వాటిని పటిష్టంగా అమలు చేస్తూ పర్యాటక శోభ ఉట్టిపడేలా ఆ ప్రాంతాలను టూరిజం అధికారుల , డెక్కన్ టెరైన్స్ స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో చర్యలు చేపడతామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెల్లడించారు. అంతకుముందు మెదక్ టూరిజం ప్రాంతాల చరిత్ర ఆనవాళ్లు సంబంధించిన వీడియో క్లిప్పింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈడియం సందీప్ జిల్లా కలెక్టర్ గారికి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, డెక్కన్ టెరైన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మీర్ ఖాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కె హైమావతి

**అక్షర కలం సిద్దిపేట జూన్ 01:**

ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా నేటి నుండి జూన్ 12వ తేదీ వరకు నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కే.హైమావతి జిల్లా అటవీశాఖ అధికారి పద్మజారాణి కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుపుతూ మరియు అడవులు వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుండి 12వ తేదీ వరకు అటవీశాఖ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారిచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, భాగస్వాములై పర్యావరణ పరిరక్షణ, మరియు అడవులు, వన్యప్రాణుల




సంరక్షణకు పాటుపడాలని, అటవీ శాఖ అధికారులు పర్యావరణ పరిరక్షణలో అడవులు, వన్యప్రాణుల, ప్రాముఖ్యత పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, అటవీశాఖ అధికారులు,ఇతర అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై సమీక్ష...... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్/ కొల్చారం జూన్ 01 (అక్షరకలం):-**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , అదనపు కలెక్టర్ నగేష్ డీఎఫ్ఓ జోజి, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు తో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి జో.జి తో కలిసి కార్యక్రమాల నిర్వహణ, కార్యాచరణ ప్రణాళిక, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపు చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ జూన్ 1 నుంచి 12 వరకు జిల్లావ్యాప్తంగా మొక్కల నాటడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీలు, విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ప్రకృతి సంరక్షణపై చర్చా వేదికలు, స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు, యువత,



స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థాయిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం పర్యావరణ పరిరక్షణ సంబంధించిన గోడ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అటవీశాఖ, రేంజ్ ఆఫీసర్స్ వ్యవసాయ, వైద్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ ఉవర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య

**అక్షర కలం సిద్దిపేట జూన్ 01:**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నంగునూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగినది. అనంతరం ఎంపీడీవో కి వినతి పత్రం సమర్పించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



యూనియన్ జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాల పైబడి పని చేస్తూ గ్రామాలలో మంచినీటి సరఫరా వీధిలైట్లు ట్రాక్టర్ నిర్వహణ దంపింగ్ యార్డ్ అనేక పనులలో నిమగ్నమై గ్రామాలను సస్యశ్యామలంగా ఉంచుతున్న పంచాయతీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల తలరాత మారని పరిస్థితి ఉంది ఇప్పటికీ కనీస వేతనాలు అమలుకు నోచుకోని దుర్భర పరిస్థితి ఉంది ముఖ్యమంత్రి గారు పంచాయతీ శాఖను రివ్యూ చేస్తూ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల ఒకటో తారీకు వేతనాలు చెల్లిస్తాహామి ఇవ్వడం జరిగినది వారికి యూనియన్ తరపున ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల అనేకమంది చనిపోయిన పరిస్థితి ఉంది.ఈ విధానం వల్ల ఉద్యోగ భద్రత కోల్పోయి తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి కనీస వేతనాలు 26000 గా నిర్ణయించే అమలు చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని రెండో పి ఆర్ సి లో పంచాయతీ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని ఇందులో పనిచేస్తున్న కారో బార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని మరియు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మనెంట్ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని దానకర్చులకు 30000 రూపాయలు చెల్లించాలని సౌకర్యాలు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగింది.రాబోయే కాలంలో గ్రామ పంచాయితీగా కార్మికుల సమస్యల పరిష్కరించని యెడల పెద్ద ఎత్తున ఉద్యమించి అవసరమన ుకుంటే సమ్మెకు పోవడానికి కూడా వెనకాడమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరంగా పరిష్కరించాలి .. జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర కలం సిద్దిపేట జూన్ 01:**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 126 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, ఎస్డిసి లు వరలక్ష్మి, సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చవద్దని భూ సారం దెబ్బతింటుంది

ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**రాయికల్ జూన్ 1 (అక్షర కలం):**

రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతులకు జీలుగా విత్తనాలను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి



వ్యవసాయం ప్రోత్సాహానికి ప్రభుత్వం కృషి చేస్తుందని,చల్గల్ వాలంతరి వ్యవసాయ క్షేత్రానికి 2కోట్లు నిధులు ముఖ్యమంత్రి మంజూరు చేశారని అన్నారు. గతం లో హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులు చల్గల్ వాలంతరి లో శిక్షణ పొందారని గుర్తుచేశారు. ప్రధాన మంత్రి సైతం ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి కృషి చేస్తున్నారు అని అన్నారు.రాష్ట్రంలో అత్యధిక వడ్ల సాగులో రెండవ స్థానంలో జగిత్యాల జిల్లా ఉందన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో 100 కోట్ల మొక్కజొన్న కొనుగోలు చేశామని,కేంద్రం మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటుందని, వడ్లు మక్కలు కేంద్రం కొనుగోలు చేయాలని,కొనుగోలు చేయక రైస్ మిల్లులో ధాన్యం నిల్వలు ఉన్నాయని,రైతులకు ఇబ్బందిగా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం 4వేల కోట్ల మక్కలు కొనుగోలు చేసిందని అన్నారు.రైతులు పచ్చిరొట్ట విత్తనాలు ఉపయోగించుకోవాలని ,పంట దిగుబడి పెంచుకోవాలని అన్నారు.పంట పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చవద్దని భూ సారం దెబ్బతింటుంది అని అన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

## మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల, జూన్ 01 (అక్షర కలం)**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా ధర్మపురి మండలం జైన, దొంతపూర్ గ్రామాల్లో, బీర్పూర్ మండల కేంద్రం, తుంగూరు గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పరిశీలనలో డిసిఎస్ఓ జితేందర్ రెడ్డి, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955